ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 19.11.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రస్తుతం పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొంటున్నారు.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మధ్యాహ్నం తమిళనాడులోని కోయంబత్తూరు చేరుకుని PM-KISAN పథకం 21వ విడత నిధులను విడుదల చేస్తారు.

3. బిహార్లో కొత్తగా ఎన్నికైన ఎన్డీఏ శాసనసభ్యులు ఈరోజు పట్నాలో సమావేశమై తమ నాయకుడిని ఎన్నుకుంటారు.

4. మాజీ ప్రధానమంత్రి ఇంధిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు.

-----------------------------

**PM-TEMPLE VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రస్తుతం పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. అంతకుముందు ఆయన శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రధానమంత్రికి పుట్టపర్తి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ప్రశాంతి నిలయంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధి వద్ద ప్రధానమంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడ గోదాన కార్యక్రమంలో భాగంగా నలుగురు రైతులకు గోదానం చేశారు.

**NSD**

**----------------------**

**PM - PM KISAN**

కాగా ఈ మధ్యాహ్నం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూరు చేరుకుని PM-KISAN పథకం 21వ విడత నిధులను విడుదల చేస్తారు. దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన 21వ విడతను మోదీ విడుదల చేస్తారు. దేశంలోని 11 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు ఇప్పటివరకు మూడు లక్షల 70 వేల కోట్ల రూపాయలకు పైగా పంపిణీ చేశామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. అర్హత కలిగిన రైతు కుటుంబాలకు ఈ పథకం ద్వారా సంవత్సరానికి ఆరు వేల రూపాయలను అందిస్తున్నారు.

**NSD**

**----------------------**

**BIHAR NDA MEETING**

బిహార్లో కొత్తగా ఎన్నికైన ఎన్డీఏ శాసనసభ్యులు ఈరోజు పట్నాలో సమావేశమై తమ నాయకుడిని ఎన్నుకుంటారు. NDA భాగస్వామ్య పక్షాలైన భారతీయ జనతా పార్టీ, జనతాదళ్ (యునైటెడ్), లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), హిందుస్తానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా నుండి 202 మంది శాసనసభ్యులు తమ నాయకుడిని ఎన్నుకుంటారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ NDA శాసనసభా పక్ష నాయకుడిగా ఎన్నికయ్యే అవకాశం ఉంది. అనంతరం నితీష్ కుమార్ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌కు తన రాజీనామాను సమర్పించడానికి రాజ్ భవన్‌కు వెళతారు. 243 మంది సభ్యుల ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం కూడా ఈరోజు ముగుస్తుంది.

BJP, JD(U) శాసనసభా పక్షాల ప్రత్యేక సమావేశాలు కూడా ఈరోజు జరగనున్నాయి. పార్టీ కేంద్ర పరిశీలకుల పర్యవేక్షణలో పాట్నాలోని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో BJP సమావేశం జరుగుతుంది.

ఇదిలా ఉండగా పాట్నాలోని చారిత్రాత్మక గాంధీ మైదానంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార

కార్యక్రమానికి సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి.

**NSD**

---------------------

**DAY ANDHRA- MAOISTS**

ఆంధ్రప్రదేశ్‌లోని రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఈ తెల్లవారుజామున మరోసారి కాల్పులు జరిగాయి. విజయవాడలో ఏపీ ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ జనరల్ మహేష్ చంద్ర లడ్డా మీడియాతో మాట్లాడుతూ... అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరు నుంచి ఏడుగురు మావోయిస్టులు మరణించారని అన్నారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవడం మంచిదని ఆయన అన్నారు. మరణించిన వారిలో కొంతమంది సీనియర్ నాయకులు ఉన్నారని, అయితే ఇందుకు సంబంధించి మరింత సమాచారం రావాల్సి ఉందని ఆయన అన్నారు.ఛత్తీస్‌గఢ్, తెలంగాణ నుండి మావోయిస్టు గ్రూపులు ఆంధ్రప్రదేశ్‌లోకి చొరబడడానికి ప్రయత్నిస్తున్నాయని ADG వివరించారు. భద్రతా దళాలు నిఘాను బలోపేతం చేశాయని, వారి కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నాయని చెప్పారు. నిన్న ఉదయం అల్లూరి సీతారామ రాజు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ లో మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా మరో ఐదుగురు మావోయిస్టులు మరణించారు.

**NSD**

---------------------

**PM-HM INDIRA – LAXMIBHAI TRIBUTE**

ఈరోజు మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆమెకు నివాళులర్పించారు. కాగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సీనియర్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ న్యూఢిల్లీలోని శక్తి స్థల్‌ను సందర్శించి ఇందిరా గాంధీకి నివాళులర్పించారు. పార్టీలోని నాయకులు కూడా ఇందిరా గాంధీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీ కార్యకర్తలు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

కాగా రాణి లక్ష్మీబాయి జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్

షా ఆమెకు నివాళులర్పించారు. మొదటి స్వాతంత్ర్య యుద్ధంలో లక్ష్మీబాయి ధైర్యం, శౌర్యం నేటికీ దేశ ప్రజల హృదయాలను ఉత్సాహంతో ఉద్వేగభరితంగా నింపుతుందని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. ఇలా ఉండగా అమిత్ షా సామాజిక మాధ్యమ పోస్ట్ లో ఒక సందేశం ఇస్తూ పౌరులు రాణి లక్ష్మీబాయి వీరగాథను చదవాలని, ఆమె త్యాగం, మాతృభూమి పట్ల తనకున్న అంకితభావం పట్ల ప్రేరణ పొందాలని కోరారు.

**NSD**

---------------------

**GOYAL - ISRAEL**

కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ రేపటి నుండి మూడు రోజుల పాటు ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. భారత్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక, ఆర్థిక సంబంధాలను, వాణిజ్యం, సాంకేతికత, ఆవిష్కరణ, పెట్టుబడిలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి రెండు దేశాలకు గల ఉమ్మడి నిబద్ధతను ఈ పర్యటన ప్రతిబింబిస్తుంది. భారత పరిశ్రమల సమాఖ్య CII, FICCI, అసోచామ్ స్టార్ట్-అప్ ఇండియా ద్వారా 60 మంది సభ్యుల వ్యాపార ప్రతినిధి బృందం గోయల్‌తో పాటు వెళుతుంది.

ఈ పర్యటన సందర్భంగా గోయల్ సీనియర్ ఇజ్రాయెల్ నాయకులతో ఉన్నత స్థాయి ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను బలోపేతం చేయడం, వ్యవసాయం, రక్షణ, అధునాతన తయారీ వంటి కీలక రంగాలలో సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడం, రెండు దేశాల వ్యాపారాల మధ్య మెరుగైన సహకారం కోసం అవకాశాలను అన్వేషించడంపై చర్చలు జరుపుతారు.

**NSD**

---------------------

**WHO-TB INDIA**

క్షయవ్యాధిపై పోరాటంలో భారత్  గణనీయమైన పురోగతి సాధించిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO ప్రశంసించింది. భారత్ లో TB కేసులను సత్వరం గుర్తిస్తున్నారని, TB సంబంధిత

మరణాలు తగ్గుతున్నాయని నిన్న విడుదల చేసిన ఒక ప్రకటనలో WHO తెలిపింది. ఆగ్నేయాసియా ప్రాంతంలో TB రేట్లు మారుతూ ఉన్నప్పటికీ, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, థాయిలాండ్‌లతో పాటు భారత్ స్థిరమైన పురోగతిని సాధించిందని, TB సంబంధిత మరణాలలో తగ్గుదల ఉందని WHO గ్లోబల్ ట్యూబర్క్యులోసిస్ నివేదిక 2025లో పేర్కొన్నారు.

**NSD**

**---------------------**

**ED**

అల్ ఫలా గ్రూప్ ఛైర్మన్ జావద్ అహ్మద్ సిద్ధిఖీని మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. ఎన్‌ఫోర్స్ మెంట్ కేసు సమాచార నివేదికలో కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా అల్ ఫలా గ్రూప్ ప్రాంగణంలో నిర్వహించిన సోదాల సమయంలో సేకరించిన ఆధారాల ప్రకారం క్షుణ్ణంగా దర్యాప్తు జరిపి సిద్ధిఖీని అరెస్టు చేశారు. అల్ ఫలా విశ్వవిద్యాలయం ప్రాంగణం, అల్ ఫలా గ్రూప్ కీలక వ్యక్తుల నివాస ప్రాంగణాలతో సహా ఢిల్లీలోని 19 ప్రదేశాలలో ఈడి నిన్న సోదాలు నిర్వహించింది.

**NSD**

**---------------------**

**IMD-WEATHER**

మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు చలిగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, కేరళ, మహేలలో కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.

**NSD**

**---------------------**

**TN- ACCIDENT**

తమిళనాడులోని తూత్తుకుడి వద్ద నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వైద్య కళాశాల విద్యార్థులు మరణించారు. బీచ్ రోడ్డులో ఐదుగురు విద్యార్థులు ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ విద్యార్థులు తూత్తుకుడి ప్రభుత్వ వైద్య కళాశాలలో నాల్గవ సంవత్సరం వైద్య విద్య చదువుతున్నారు.

**NSD**

---------------------

**MN::DIVYA DP-I 19.11.2025**

**PM-TEMPLE VISIT**

Prime Minister Narendra Modi today arrived at Puttaparthi Airport in the Sri Sathya Sai District Headquarters to participate in the centenary celebrations of Bhagawan Sri Sathya Sai Baba. The Prime Minister was accorded a grand welcome at the Puttaparthi Airport by the Chief Minister N. Chandrababu Naidu, Deputy Chief Minister K. Pawan Kalyan and public representatives and officials.

The Prime Minister performed special prayers at the Maha Samadhi of Bhagwan Sri Sathya Sai Baba in Prasanthi Nilayam. There, he donated Godanam to four farmers as part of the Godana program for farmers.

**<><>Allu Murali,**

**VIJAYWADA, MAIL, 1045 HRS**

**TRIPTI DP-I 19.11.2025**

**PM - PM KISAN**

Prime Minister Narendra Modi will release the 21st installment of the PM-KISAN scheme from Coimbatore, Tamil Nadu this afternoon. Mr Modi will release the 21st installment, amounting to more than 18 thousand crore rupees to support nine crore farmers across the country.

Union Agriculture and Farmers Welfare Ministry said, so far, more than three lakh 70 thousand crore rupees have been disbursed to over 11 crore farmer families in the country. The scheme provides six thousand

rupees a year to eligible farmer families, becoming one of the world's largest Direct Benefit Transfer programmes. The benefits of the scheme are being provided to those farmers whose land details are seeded in PM KISAN portal, have bank accounts seeded with Aadhaar and eKYC is completed.

**DIPENDRA/0952**

**TRIPTI:ABHISHEK MP-I**
**19.11.2025**

**BIHAR NDA MEETING**

In Bihar, the National Democratic Alliance, NDA will elect the leader of the legislative party today. All 202 legislators from the NDA coalition partners - the Bharatiya Janata Party, Janata Dal (United), Lok Janshakti Party (Ram Vilas), Hindustani Awam Morcha, and Rashtriya Lok Morcha - will elect their leader. Chief Minister Nitish Kumar is expected to be elected as the leader of the NDA legislative party. He will stake his claim to form the government today itself. Once Nitish Kumar is elected as the NDA legislative party leader, he will go to Raj Bhavan to submit his resignation to Governor Arif Mohammed Khan. The 243 member current Assembly's term will also end today, as the Cabinet has recommended its dissolution effective from today.

Separate meetings of the BJP and JD(U) legislative parties are also scheduled to be held this morning. The BJP meeting will be held at the Party's state headquarters in Patna under the supervision of the party's central observers.

Meanwhile, Preparations for the swearing-in ceremony of the Chief Minister at Patna's historic Gandhi Maidan are in full swing. Prime Minister Narendra Modi, Chief Ministers from NDA-ruled states, and many other dignitaries will be attending the event. BJP State President Dr. Dilip Jaiswal has said, around three lakh people are expected to witness the ceremony at Gandhi Maidan.

**<<>> DHARMENDRA/PATNA/MAIL 0654**

**MN::DIVYA DP-I**
**19.11.2025**

**DAY ANDHRA- MAOISTS**

In Andhra Pradesh, another exchange of fire took place in the agency region of Rampachodavaram early this morning. Speaking to the media in

Vijayawada, AP Intelligence Additional Director General Mahesh Chandra Ladda said that six to seven Maoists were killed in the encounter between security forces and Maoists in the forest area. He added that it would be better for the remaining Maoists to surrender. He said there are indications that some senior leaders were among those killed, but detailed information is still awaited.

The ADG explained that Maoist groups have been attempting to enter Andhra Pradesh from Chhattisgarh and Telangana. He said security forces have strengthened surveillance and closely monitored their movements. An operation was launched on 17 November, and on the morning of 18 November, an encounter took place in Alluri Sitarama Raju district, in which Central Committee member Madvi Hidma and five other Maoists were killed.

ADG Ladda also said that 50 people were arrested in NTR, Krishna, Eluru, Kakinada and Konaseema districts in recent operations. Among those arrested were three Special Zonal Committee members, 23 platoon members, five divisional committee members and 19 area committee members. He said all arrests were made carefully to ensure no harm came to the public. Large quantities of weapons and explosives were also seized from the Maoists.

He added that after the Maredumilli encounter on Tuesday, some Maoists escaped into the forest. Special teams have been deployed to trace and arrest them.

**<><>Allu Murali,**

**VIJAYWADA, MAIL, 1005 HRS**

Enforcement Directorate (ED) has arrested Jawad Ahmed Siddiqui, Chairman of the Al Falah group, under Prevention of Money Laundering Act (PMLA), 2002. The arrest took place following a detailed investigation and analysis of evidences gathered during search action conducted at Al Falah group premises in the ongoing probe in an Enforcement Case Information Report.

ED has conducted search operations at 19 locations in Delhi yesterday including the premises of Al Falah University and residential premises of key persons of Al Falah group.

**<><><>**

Prime Minister Narendra Modi and Home Minister Amit Shah have paid tribute to Rani Lakshmibai on her birth anniversary today. In a social

media post, the Prime Minister said that the story of Lakshmibai’s bravery and valour in the first war of independence fills the hearts of the countrymen with zeal and passion even today.The Home Minister in his social media post urged the citizens to read Rani Laxmibai's saga of heroism and draw inspiration from her sacrifice and dedication to the motherland.

Prime Minister Modi also paid tributes to former Prime Minister Indira Gandhi on her birth anniversary today.

**MN DP-I 19.11.2025**

**CONGRESS - INDIRA GANDHI (Also take PM's tribute MPI)**

On the occasion of the birth anniversary of former Prime Minister Indira Gandhi, Congress President Mallikarjun Kharge, Senior party leaders Sonia Gandhi and Rahul Gandhi visited Shakti Sthal in New Delhi and paid homage to Indira Gandhi. Other leaders of the party also paid tributes to Indira Gandhi.

**<><>ANAND/1044**

**MN DP-I 19.11.2025**

**GOYAL - ISRAEL**

Commerce and Industry Minister Piyush Goyal will be on a three day visit to Israel from tomorrow. The visit underscores the growing strategic and economic engagement between India and Israel and reflects the shared commitment of both countries to deepen bilateral cooperation across trade, technology, innovation and investment. Mr Goyal will be accompanied by a 60-member business delegation, facilitated by CII, FICCI, Assocham and Start-up India.

During the visit, Mr Goyal will hold high-level bilateral meetings with senior Israeli leadership. The discussions are expected to focus on strengthening trade and investment ties, advancing cooperation in key sectors such as agriculture, defence, advanced manufacturing and exploring opportunities for enhanced collaboration between businesses of both countries. The visit is expected to further reinforce the longstanding partnership between India and Israel, strengthen economic linkages, and create new pathways for collaboration in areas of mutual interest.

**<><>DIPENDRA/1035**

**TRIPTI DP-II**
**19.11.2025**
**WHO-TB INDIA**

The World Health Organization (WHO) has praised India for making significant progress in the fight against tuberculosis (TB). In a statement released yesterday, the WHO highlighted that India's detection gap for TB cases has narrowed, and TB-related deaths have started to show improvement.

The WHO's Global Tuberculosis Report 2025 pointed out that while TB rates continue to vary across the South-East Asia Region, India, along with Bangladesh, Bhutan, Nepal, and Thailand, has made steady progress, with declines in TB-related mortality.

In India, an estimated 2.71 million people are living with TB. However, the country has seen improvements in case detection and mortality rates compared to previous years, especially after the recovery of essential TB services post-COVID-19.

The report said, countries like Myanmar and Timor-Leste continue to experience higher TB incidence rates, with around 480-500 cases per lakh population.

**<<>> PTI/0843**

**TRIPTI:ABHISHEK MP-I**
**19.11.2025**
**TN- ACCIDENT**

In Tamil Nadu, three Medical college students were killed in a road accident at Thoothukudi last night. The accident occurred when the vehicle in which five students were traveling in the Beach road, ran out of control and hit a tree. The students were in their fourth year of medical studies at the Government medical College Thoothukudi.

**JOY/COIMBATORE/ MAIL 0756**

**TRIPTI MP-I 19-11-2025**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast cold wave conditions over isolated places of Madhya Maharashtra and Madhya

Pradesh today. Heavy rainfall is predicted at isolated places over Andaman and Nicobar Islands, Lakshadweep, Tamil Nadu, Puducherry and Karaikal for the day. Thunderstorms accompanied with lightning is expected at isolated places over Andhra Pradesh, Kerala and Mahe. Squally weather will prevail along and off south Kerala coast, adjoining Lakshadweep area, over Comorin area, Gulf of Mannar, over Andaman Sea, adjoining parts of southeast, east central Bay of Bengal.

Meanwhile, the air quality in Delhi-NCR continues to be in a very poor category. The Air Quality Index (AQI) recorded 389 as of 7 AM today. In view of the poor air quality, the Commission for Air Quality Management has imposed Stage III of the Graded Response Action Plan in the national capital and adjoining areas.

**AKSHIT/RISHU/0725**